తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ సోమవారం 12-02-2024 పేజీల్-12

# మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులేవి??

## మాజీ మంత్రి హరీష్ రావు



రాష్ట్ర అసెంబ్లీలో శనివారం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ కేటాయింపులు చేసిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. 2024-25 బడ్జెట్‌లో రూ.4,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ బడ్జెట్‌లో కేవలం రూ.2,200 కోట్లు కేటాయించిందని హరీష్ రావు గుర్తు చేశారు. ఆదివారం సిద్దిపేట నుంచి ఉమ్రా యాత్రకు వెళ్తున్న ముస్లింలకు హరీష్ రావు పంపిణీ చేస్తూ.. తన సొంత ఖర్చులతో ఏటా 10 మంది పేద ముస్లింలను ఉమ్రా యాత్రకు పంపిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ తరహాలో సిద్దిపేటలో ఆధునిక హజ్ హౌస్ ఉందని హరీష్ రావు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్

మిగతా 2లో..

# బడ్జెట్ లో 13శాతం అప్పుల చెల్లింపులకే పోతుంది

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

గత ప్రభుత్వం అప్పులను మిగిల్చి వెళ్తే%ా% బడ్జెట్ లో 13శాతం అప్పుల చెల్లింపులకే పోతుందని రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సికింద్రాబాద్ లోని మోండా మార్కెట్ డివిజన్ లో ప్రభుత్వ పాఠశాలలో పవర్ బోర్ ను ప్రారంభించారు. అనంతరం సనత్ నగర్ నియోజక వర్గంలో ఆయన పర్యటనలో మాట్లాడుతూ.. బడ్జెట్ లో సంక్షేమం, విద్యా, వైద్యం కు పెద్దపీట వేసామన్నారు. గత ప్రభుత్వం అంకెల, మాటల గారడితో కాలం వెల్లదీసిందన్నారు. రెగ్యులర్ బడ్జెట్ చాలా గొప్పగా ఉంటుందన్నారు. %===% సూపర్ గేమ్ చేంజ్



మిగతా 2లో..



# హస్తం గూటికి మాజీ మేయర్..?

## సీఎం రేవంత్ రెడ్డితో బొంతు రామ్మోహన్ భేటీ

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి రోజుకో షాక్ తగులుతోంది. ఒక్కొక్కరుగా కారు దిగి చేతికి దగ్గరవుతున్నారు. మాజీ మంత్రి పట్నం నరేందర్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విషయం మరువకముందే కారు పార్టీకి ఇంకో షాక్ తగిలింది. తాజాగా హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక హైదరాబాద్ నగరానికి బొంతు రామ్మోహన్ తొలి మేయర్‌గా పనిచేశారు. బొంతు రామ్మోహన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సన్నిహితుడని పేరు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో

మిగతా 2లో..



# మేడారంలో భారీ బందోబస్తు

## 500 సీసీ కెమెరాలు, 14 వేల మంది పోలీసులు

వనదేవతల జాతర మరో కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. చుట్టుపక్కల రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈసారి లక్షన్నర మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నాలుగు రోజుల పాటు రద్దీగా ఉండే ఈ జాతరలో పోలీసు వ్యవస్థ ఎంతో కీలకం. అమ్మవారిని స్టాళ్ల వద్దకు తీసుకెళ్లడం, ప్రముఖులకు భద్రత కల్పించడం, మేడారం వచ్చే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడడం, జాతరలో రద్దీని నియంత్రించడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడడం, దొంగతనాల నియంత్రణ ఇలా ప్రతి ఒక్క పనిపైనే

మిగతా 2లో..

# హస్తం గూటికి మాజీ మేయర్..?

మొదటిపేజీ తరువాయి..

మాజీ మేయర్ ఉప్పల్ టికెట్ ఆశించి భంగపడ్డారు. బొంతు రామ్మోహన్‌కు కాకుండా బీఆర్ఎస్ ఉప్పల్ అసెంబ్లీ టికెట్‌ను బండారి లక్ష్మారెడ్డికి కేటాయించింది.

లక్ష్మారెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డిపై 49 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు.బొంతు రామ్మోహన్ భార్య బొంతు శ్రీదేవి ప్రస్తుతం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్నారు. రామ్మోహన్ త్వరలో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. మల్కాజ్‌గిరి పార్లమెంట్ సెగ్మెంట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఫిబ్రవరి 8న ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షి సమక్షంలో అధికార పార్టీలో చేరారు. గత లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి ప్రస్తుత సీఎం కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. దీంతో ఈ సీటులో మళ్లీ కాంగ్రెస్ విజయం సాధించాలని సర్వశక్తులు ఒడ్డుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని సీట్లను బీఆర్ఎస్ గెలుచుకుంది.అంతకుముందు జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మి రేవంత్‌రెడ్డితో సమావేశమై జీహెచ్ఎంసీ నిధుల విడుదలపై చర్చించినట్లు సమాచారం. పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరే యోచనలో ఉన్నట్లు సమాచారం అందడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారితో సమావేశమయ్యారు.

## మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులేవి??

మొదటిపేజీ తరువాయి..

తర్వాత హజ్ హౌస్ ఉన్న తొలి జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో హజ్ హౌస్ నిర్మించేందుకు తనకున్న మంచి కార్యాలయాలను ఉపయోగించుకున్నానని చెప్పారు.మైనారిటీలకు ఏమైనా సహాయం కావాలంటే ఆదుకుంటామని హామీ ఇచ్చారు హరీష్ రావు.. కాంగ్రెస్ సర్కారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశ పరిచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు తగ్గట్లుగా నిధుల కేటాయింపులు లేవని విమర్శించారు. జనవరి, ఫిబ్రవరి పింఛన్లు ఇంకా ఇవ్వలేదని హరీశ్ అన్నారు. రూ.4000 పింఛన్ అని చెప్పి.. రూ.2000 పింఛన్ కూడా ఇవ్వట్లేదని విమర్శించారు. 'ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీ అమలు కావాలంటే రూ.23 వేల కోట్లు కావాలి. కానీ బడ్జెట్‌లో పెట్టింది 7 వేల కోట్లే. నిరుద్యోగ భృతి గురించి ఎక్కడా ప్రస్తావన లేదని హరీష్ రావు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కడవేర్గు రాజనర్సు, పాల సాయిరాం, కొండా సంపత్‌రెడ్డి, మచ్చా వేణుగోపాల్‌రెడ్డి, ఎండీ మోయిజ్, ఎండి జావేద్, ఎండి ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్ లో 13శాతం అప్పుల చెల్లింపులకే పోతుంది

మొదటిపేజీ తరువాయి..

గా%ౌా% తెలంగాణాకు తలమానికంగా మారబోతుందన్నారు. మాజీ చీఫ్ సెక్రెటరీ సోమేశ్ కుమార్ వల్లే %===% ఆలస్యం అయ్యిందన్నారు. %ూాదీజ% ఎన్నికల అస్త్రం గానే చూసారు కేసీఆర్ అన్నారు. %ూాదీజ% నీ నిర్లక్ష్యం చేసి, నల్లగొండ జిల్లాను ఎండబెట్టుంది కేసీఆర్ అని మండిపడ్డారు. జగన్ తో కుమ్మక్కై కృష్ణా జలాల వాటాలో తెలంగాణకు అన్యాయం చేసారన్నారు. %ఖ=వీదీ% గురించి మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్, హరీష్ రావు కు లేదన్నారు. స్కూల్స్ లో సదుపయలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమలు ప్రారంభించారు. బిఆర్ఎస్ నేతల చెప్పు చేతల్లో వుంటూ భయపడి పనులు ఆపవద్దని అధికారుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యా రంగానికి అంతగా కేటాయించలేదన్నారు. మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప పనులు జరగడం లేదన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోకుండా నిధులు మళ్లించిందన్నారు. ఈ ప్రభుత్వంలో విద్యారంగానికి అంతగా బడ్జెట్ కేటాయించలేదన్నారు.



## రాష్ట్రంలో భారీగా ఎంపీడీఓల బదిలీలు

రాష్ట్రంలో భారీగా ఎంపీడీఓల బదిలీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే.. నిన్న డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎంపీడీఓలను బదిలీ చేసింది. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సేవలందిస్తున్న 395 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సొంత జిల్లాల్లో పని చేస్తున్న వారితో పాటు మూడేళ్లకుపైగా ఒకేచోట పని చేస్తున్న ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని గతేడాది డిసెంబర్‌లో ఎన్నికల కమిషన్ ఆదేశించింది.ఈసీ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం 395 మంది మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారులను బదిలీ చేసింది తెలంగాణ సర్కార్. అయితే.. ఇదిలా ఉండగా.. శనివారం ప్రభుత్వం 32 మంది డిప్యూటీ కలెక్టర్లతో పాటు 132 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీజోన్-1లో 84 మంది తహసీల్దార్లు, మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

### మాఘమాసం... మంచి తరుణం।

మాఘం...శుభ ముహూర్తాల మాసం. అందుకే అందరూ ఈ మాసం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు.వివాహం... ప్రతి ఒక్కరి జీవితంలో అపురూపమైన వేడుక. అందుకే కలకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని అందరూ భావిస్తుంటారు. పిల్లల తల్లిదండ్రులైతే మంచి ముహూర్తంలో మూడుముళ్లు వేయించాలని భావిస్తుంటారు. అందుకోసం అవసరమైతే నెలల తరబడి వేచి చూస్తుంటారు. మాఘమాసం విశిష్టత: మాఘమాసం తెలుగు సంవత్సరంలో పదకొండవ నెల. చంద్రుడు మఖ నక్షత్రంతో కూడుకున్న మాసం కాబట్టి ఇది మాఘమాసం అయింది. ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే ఈ మాసం విష్ణుమూర్తికి ప్రీతిప్రథమైనది.హిందువులకు కార్తీక మాసంలో పెట్టే దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉందో.. మాఘమాసంలో చేసే స్నానానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉంది.'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించి.. క్రతువులు నిర్వహించే వారు కనుక ఈ మాసం మాఘమాసమైంది. మాఘ స్నానం పవిత్రస్నానంగా భావిస్తారు. మాఘస్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. మృకండుముని మనస్విని మాఘస్నాన పుణ్యఫలమే వారి కుమారుడైన మార్కండేయుని అపమృత్యువును తొలగించిందని పురాణ కథనం.నదీ స్నానం అర్ఘ్యం:మాఘమాసంలో ఈ స్నానాలకు అధిష్ఠానదైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యునికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాపవినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం. స్నానం చేసేటప్పుడు 'దు:ఖ దారిద్ర్య నాశాయ, శ్రీ విష్ణోతోషణాయచ! ప్రాత:స్నానం కరోమ్య, మాఘ పాప వినాశనం!' అని చేసిన తరువాత 'సవిత్రేప్రసవిత్రేచ! పరంధామజలేమమ! త్వత్తేజసా పరిభ్రష్టం,పాపం యాతు సహస్రదా!' అని చదవాలి. సూర్య భగవానునికి ఆర్ఘ్యమివ్వాలి. స్నాన సమయంలో 'ప్రయాగ'ను స్మరిస్తే ఉత్తమ ఫలం లభిస్తుందని విశ్వాసం. మాఘ పూర్ణిమను' మహామాఘం ' అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ. ఈ రోజున సముద్రస్నానం మహిమాన్విత ఫలదాయకమంటారు.

## మేడారంలో భారీ బందోబస్తు

మొదటిపేజీ తరువాయి..

ఆధారపడి ఉంది. పోలీసు. అందుకే మేడారం మహాజాతరలో పోలీసు బందోబస్తు కీలకం. మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు పోలీసు బందోబస్తును సిద్ధం చేసినట్లు అధికారులు చెబుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మేడారం జాతర పోలీసులకు సవాల్‌గా మారింది. సమ్మక్క సారలమ్మ జాతర 2024)లో కాస్త నిర్లక్ష్యం చేసినా%ౌ ా% తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. దీంతో ఎక్కడికక్కడ పోలీసు బందోబస్తు కోసం ఈసారి పెద్ద ఎత్తున బలగాలను మోహరిస్తున్నారు. జాతర ముగిసే వరకు 14 వేల మందితో భారీ ఊరేగింపు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఐజీ డాక్టర్ తరుణ్ జోషి మేడారం మహాజాతర భద్రత, నిఘాపై కసరత్తు చేస్తున్నారు. గతంలో మేడారం ట్రాఫిక్ ఇన్ చార్జిగా పనిచేసిన ఆయన జాతరపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఐజీ, డీఐజీలతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 20 మంది ఎస్పీలు, 42 మంది ఏఎస్పీలు, 140 మంది డీఎస్పీలు, 400



మంది సీఐలు, 1000 మంది ఎస్సైలు, దాదాపు 12 వేల మంది కానిస్టేబుళ్లకు జాతర విధులు కేటాయించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.మేడారమ సమ్మక్క సారలమ్మ జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు ప్రారంభం కానుండగా, ఆ నాలుగు రోజుల్లోనే సుమారు లక్షన్నర మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందని అంచనా. భక్తుల రద్దీని అదుపు చేయడం కత్తిమీద సాములాంటిది. ఇప్పటికే జాతర సమయంలో చిన్నచిన్న దొంగతనాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జాతర రద్దీ నియంత్రణకు పోలీసులు బందోబస్తుతో పాటు ఎక్కడికక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. జాతర పరిసరాల్లో మొత్తం 500లకు పైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి మేడారం జాతరను పర్యవేక్షిస్తామని ములుగు ఎస్పీ శబరీష్ ఇప్పటికే స్పష్టం చేశారు.సమ్మక్క-సారలమ్మను దర్శించుకునేందుకు ఈసారి పెద్ద ఎత్తున ప్రముఖులు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా జాతరకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు పనులపై దృష్టి సారించి వేగవంతం చేస్తున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే మేడారం పనులను పర్యవేక్షిస్తున్న తరుణంలో జాతర సందర్భంగా రాష్ట్రంలోని మంత్రులంతా అక్కడికి వచ్చే అవకాశం ఉంది. దాంతో పాటు దర్శనానికి వచ్చే సాధారణ భక్తులు, వీఐపీ, వీవీఐపీ భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ప్రముఖుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

# ఘనంగా ఎన్ ఎస్ ఛానెల్ మూడవ వార్షికోత్సవం



మునిపల్లి ఫిబ్రవరి 11 ( ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం భుదేరా చౌరస్తాలో గల యన్ గార్డెన్ లో ఆదివారం రోజున ఎన్ ఎస్ ఛానల్ మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛానెల్ డైరెక్టర్ జి. నర్సింలు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఛానెల్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సేవలను అందిస్తోంది అని అన్నారు. సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉండేలా ప్రజలకు ప్రభుత్వానికి సమాచారాన్ని చేరవేయటంలో ఎన్ ఎస్ ఛానెల్ రిపోర్టర్ లు కష్టపడుతున్నారు అన్నారు. ఇదే కృషిని నిరంతరం కొనసాగించేలా కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ బి శ్రీనివాస్ , ఎన్ ఎస్ ఛానెల్ రిపోర్టర్ లు , గ్రామ పెద్దలు , ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన విటిజీసెట్ ప్రవేశ పరీక్ష

మునిపల్లి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) మునిపల్లి మండల పరిధిలోని భుదేరా లో గల మహిళ డిగ్రీ కళాశాలలో ఆదివారం రోజున నిర్వహించిన విటిజీసెట్ ప్రవేశ పరీక్ష కు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ అరిఫా తెరస్సిన్ అరా తెలియజేశారు. ఈ పరీక్షకు గాను 336 మందికి గాను 320 మంది విద్యార్థులు హాజరు అయ్యారని 95% శాతం విద్యార్థులు హాజరు అయినట్టు ఒక ప్రకటనలో తెలిపారు.

# సింగరేణిలో దోపిడీని కళ్లకు కట్టిన 'బొగ్గురవ్వలు'

– తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్




హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) : సింగరేణి కార్మికుల పోరాటాలతో పాటు అక్కడ జరిగిన దోపిడీ, దౌర్జన్యాల ప్రతిరూపమే 'బొగ్గురవ్వలు' పుస్తకమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రచయిత గురిజాల రవీందర్ రచించిన 'బొగ్గురవ్వలు' పుస్తకాన్ని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, పౌరహక్కుల నేత హరగోపాల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా జస్టిస్ చంద్రకుమార్ తో కలసి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణిలో జరిగిన అన్యాయాలు, దోపిడిలను ఈ పుస్తకం కళ్లకు కట్టినట్లు చూపిందన్నారు. ఈ పుస్తకం భవిష్యత్ తరాలకు వెలుగులు నింపుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ మానవీయ విలువలు ఈ పుస్తకంలో వివరించారని తెలిపారు. విప్లవోద్యమ చరిత్రను 'బొగ్గురవ్వ'లో తెలియచేశారని వివరించారు. రచయిత డాక్టర్ చమన్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాత్రికేయులు హెచ్ రవీందర్, సీహెచ్ రమణాచారి, రామకృష్ణారావు, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య, రచయిత గురిజాల రవీందర్ సతీమణి సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చింటు గౌడ్ జన్మదిన వేడుకలు

నంగునూరు ప్రజాజ్యోతి : బిఆర్ఎస్ యూత్ నాయకులు చింటు గౌడ్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, ఎడ్ల సోమిరెడ్డి గారు, నంగునూర్ మండల పి ఎ సి ఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్. మాజీ ఏఎంసి చైర్మన్ రాగుల సారయ్య , రాంపూర్ సర్పంచ్ అనగోని పరశురాములు గౌడ్ ఎంపీటీసీ బెదురు తిరుపతి నాయకులు, శ్రీకాంత్, సంపత్, అనిల్ రెడ్డి, ఇమ్రాన్, చరణ్, సాయి గౌడ్ పరశురాములు , బన్నీ తదితరుల పాల్గొన్నారు.



# నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





సిద్దిపేట టౌన్: ప్రజా జ్యోతి సిద్దిపేట పట్టణం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పలు వివాహాలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు పోలీస్ కన్వేన్షన్ హాల్ లో జరిగిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కుమారుని వివాహానికి వయోల గార్డెన్ లో జరిగిన విద్యార్థి విభాగం నంగునూరు మండల అధ్యక్షుడు గోవిందారం రవి వివాహానికి దేవి గార్డెన్ లో జరిగిన మాజీ సంతోషి మాత దేవాలయం చైర్మన్ కుమారుని నిశ్చితార్థం కు అదేవిదంగా ముదిరాజ్ ఫంక్షన్ హాల్ బైరి అంజయ్య మెట్రో గార్డెన్ లలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

# మైనార్టీలకు మొండిచెయ్యి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం

– బడ్జెట్‌లో రూ. 4వేల కోట్లు కేటాయిస్తామని, రూ. 2,200 కోట్లు కేటాయించారు

– హైదరాబాద్‌త తర్వాత సిద్దిపేటలో హజ్ హౌజ్ నిర్మాణం

– మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు




సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : ఎన్నికల్లో మైనారిటీలకు పెద్ద పీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి బడ్జెట్ లోనే మొండిచెయ్యి చూపిందని మాజీమంత్రి, స ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని హజ్ హౌస్ లో ఉమ్రా యాత్రకు వెళుతున్న పదిమంది ముస్లిం యువకులను మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ అల్లాహ్ దయతో ఉమ్రా యాత్రను సంతోషంగా ముగించుకొని రావాలని సూచించారు. పేద ప్రజలు ఉమ్రా యాత్రకు వెళ్లేందుకు ప్రతి ఏటా నా స్వంత ఖర్చులతో పదిమందిని ఎంపిక చేసి పంపిస్తున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ తర్వాత సిద్దిపేటలోనే హజ్ హౌజ్ ను అన్నీ హంగులతో నిర్మించుకున్నట్లు తెలిపారు. మంచి పనులు చేస్తే అల్లాహ్ దీవేనలుంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి కోసం బడ్జెట్ లో రూ. 4వేల కోట్లు ప్రవేశపెడతామని చెప్పి రూ. 2,200 కోట్లు ప్రవేశపెట్టి మోసం చేసిందని తెలిపారు. మీ దీవెనలు ఎల్లప్పుడు అందించారని, ఎల్లప్పుడు మీకు అన్నీ వేళలో అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, కొండం సంపత్ రెడ్డి, పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మోయిజ్, జావేద్, అహ్మద్, ఫక్రుద్దిన్, తాహెర్, గౌస్ మోహియొద్దిన్, ఫరీదొద్దిన్, అబ్దుల్ సమి, ముక్తి సలాం, అలామ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నమస్కారాల పోటీల్లో
# రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించిన హాసిని



**సిద్దిపేట(చేర్యాల) ప్రజాజ్యోతి:** రథసప్తమి పురస్కరించుకుని వ్యాస మహర్షి యోగా సొసైటీ సిద్దిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారాల పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 400 మందికి పైగా పాల్గొనగా చేర్యాల ప్రాంత యోగా అభ్యాసకురాలు ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయం లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని మంతపురి హాసిని 661 సూర్య నమస్కారాలతో మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించి గోల్డ్ మెడల్ తో పాటు 5000 రూపాయలు నగదును ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే అద్భుత ప్రతిభ కనబరిచిన హాసిని నిమాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, అతిథిలు అభినందించారు.

## ఎల్కల్ గ్రామంలో వైభవంగా
## కొనసాగుతున్న అనంత పద్మనాభ స్వామి ధ్వజస్తంభ ఉత్సవాలు



**రాయపోల్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)** రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో అనంత పద్మనాభ స్వామి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దంపతులు హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ నిర్వాహకులు అట్ల రామకృష్ణారెడ్డి దంపతులు ధ్వజస్తంభ ప్రతిష్టలు పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్ట లో భాగంనగా ఆదివారం రోజున ఉదయం దేవాలయంలోని హోమం కార్యక్రమంలో అట్ల రామకృష్ణారెడ్డి తోపాటు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం వేద పంతులు పంతుల విశ్వ కేశర ఆధరణ. మూల మంత్ర ఉత్సవం. జులాదివాసం. పూర్ణాహుతి. సుందర్శ హోమం. పంచసూక్తి హోమం. దెన్యాది వాసం. పుష్పాది వాసం. శాసనం మంగళ శాసనం. తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు చేపట్టారు. కాగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దంపతులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటయ్య దంపతులు గ్రామ ప్రజలు భక్తులు అనంత పద్మ స్వామి ధ్వజ స్తంభ ఉత్సవాలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొనడంతో ఎల్కల్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది

# మద్దూర్‌లో ఘనంగా బొడ్రాయి మహోత్సవం వేడుకలు

– పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**చేర్యాల( మద్దూర్) ప్రజాజ్యోతి :** మద్దూరు మండల కేంద్రంలో బొడ్రాయి మహోత్సవం వేడుకలు జరుగుతున్నాయి. ఆదివారం బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు , నియోజకవర్గ ఇంఛార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఆయన వెంట జడ్పీటిసి గిరి కొండల్ రెడ్డి, మ్యాక మల్లేశం,శౌకత్ అలీ,కామిడి రమేష్ రెడ్డి,రాగుల శ్రీనివాస్ రెడ్డి, మ–ంస్యాల యాదగిరి,మహిపాల్ రెడ్డి ,ఫసి అహ్మద్, ఫరీద్, తదితరులు ఉన్నారు.

# మానవతా వాది డా పెంటం స్వామికి సోషల్ సర్వీస్ అవార్డ్



**సిద్దిపేట (దుబ్బాక) ప్రజాజ్యోతి :** విశ్వగురు వరల్డ్ రికార్డు సంస్థ సీఈవో సత్యవోలు రాంబాబు నేతృత్వంలో వివిధ రంగాలలో సంఘసంస్కర్తలను కళాకారులను ప్రోత్సహించే విధంగా వారిని ఎంపిక చేసి గౌరవ ముఖ్య అతిథులైన హైకోర్టు జస్టిస్ వేణుగోపాల్ సువస్త్రాలతో అవార్డు గ్రహీతలకు వారి చేసిన సేవా కార్యక్రమాలను నైపుణ్యత వివరిస్తూ వారికి అవార్డ్స్ ఇవ్వడం జరిగింది.అవార్డ్స్ అందుకున్న వారిలో సిద్దిపేట నివాసి ప్రకృతి వైద్యుడు ,వివిధ సంఘాల సంఘసేవకులు, మానవ సేవే మాధవ సేవ అనే వాక్య అంశలో నడిచే మానవతా సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పెంటమ్ స్వామి గారికి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ తరపున ఘన కీర్తి దక్కడం విశేషం. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ పెంటం స్వామి ఆయుర్వేద వైద్య సేవలో చేసిన సేవకు గాను గుర్తింపుగా తెలంగాణ హై కోర్టు జడ్జి జస్టిస్ ఈ.వి వేణు గోపాల్ చేతుల మీదగా ఔట్స్టాండింగ్ సోషల్ సర్వీస్ అవార్డ్ అందజేశారు. అవార్డ్ రావడం పై పెంటం స్వామి ఆనందం వ్యక్తం చేశారు.ముందు ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే విధంగా దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వాగురు వరల్డ్ రికార్డ్స్ ముఖ్య అతిథులుగా హై కోర్టు జడ్జి జస్టిస్ ఈ. వి వేణు గోపాల్ గారు,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బీ. లక్ష్మీకాంతం, రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి నేరెళ్ళ మాల్యాద్రి,డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ పొన్నూరు మదన్ మోహన్, ట్రాన్స్ఫర్మేషనల్ కోచ్ డా . ఎం ఆర్ ఎస్ రాజు, ఫౌండర్ అండ్ సీఈఓ విష్వగురు వరల్డ్ రికార్డ్స్ డా . సత్యవోలు రాంబాబు, 2024 అవార్డ్ గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇది ముమ్మాటికీ ప్రజా సంక్షేమ బడ్జెట్టే

– మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ముమ్మాటికీ రాష్ట్రం లో సబ్బండా వర్గాల ప్రజల సంక్షేమం కోసమే ప్రవేశ పెట్టిన ప్రజా బడ్జెట్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ లో వున్నా తెలంగాణ రాష్ట్రన్ని అప్పుల కుప్పగా చేసి రాష్ట్రన్ని ఆర్థికంగా 50 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్ళింది అన్నారు. రాష్ట్ర సంపాదను మొత్తన్ని కేవలం కల్వకుంట్ల కుటుంబం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోగు చేసుకున్నారు. శనివారం అసెంబ్లీ లో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అభినందనీయమని. ఆరు గ్యారంటి ల అమలు కోసం 53.196కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ కు 40.080కోట్లు, వైద్య రంగానికి 11.500 కోట్లు, గృహ జ్యోతి కి 2418 కోట్లు కేటాయించి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయడానికి కట్టుబడి ఉందని బడ్జెట్ లెక్కల ద్వారా చెప్పకనే చెప్పారన్నారు. బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలను, ఆశయాలను, ఆకాంక్ష లను ప్రతిబింబిచే విధంగా ఉందనీ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం లో భాగంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ 6గ్యారంటీ లు అమలు చేసి తిరుతమని ధీమా వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ ద్వారా,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ,మహిళా ల అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అర్థం అయింది అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాత్రం విద్య, వైద్య,విద్యుత్, నీటిపారుదల ఇలా అన్ని రంగాలలో తెలంగాణ ఆగమయ్యిందని అన్నిటినీ సరిచేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పై ఉన్నదని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బి ఆర్ ఎస్ నీ రాష్ట్రం లో, దేశం లో నామ–రూపాలు లేకుండా చేసి రాహుల్ గాంధీ గాంధీ కి ప్రధాన మంత్రి చేయాల్సినా బాధ్యత తెలంగాణ ప్రజానీకం పై ఉందని దీని కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్దులై పని చేయాలనీ మీసం మహేందర్ యాదవ్ తెలియజేస్తున్న మన్నారు.

# అధికారంలోకి రాగానే హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

– కల్యాణ లక్ష్మి, షాదీ ముబారాక్ కు తులం బంగారంపై బడ్జెట్ లో కేటాయించన ప్రభుత్వం

– బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో 13 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 12వేలకోట్లు ఇచ్చాం

– మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నేడు అధికారంలోకి రాగానే మాట మార్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లబ్ధిదారులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చెక్కులను అందజేశారు. ఈ సదర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దింటి ఆడపిల్లకు అండగా ఉండేందుకు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని మాజీ సీఎం కేసిఆర్ ప్రారంభించారని తెలిపారు. పదేళ్ల ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని 13 లక్షల పేదింటి ఆడపిల్లల పెళ్ళిళ్లకు రూ. 12 వేల కోట్లు ఆర్థిక సహాయం అందించామన్నారు. గెలిపిస్తే కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించలేదన్నారు. వృద్ధులకు ఆసరా కింద రూ 4 వేలు పెన్షన్ అందిస్తామని అబద్ధాలు చెప్పారని తెలిపారు. 4వేలు కాదు కదా కనీసం గత రెండు నెలలు జనవరి, ఫిబ్రవరికి సంభందించి రూ. 2వేల పెన్షన్ ను ఇంతవరకు చెల్లించలేదని చెప్పారు. వ్యవసాయం సంబంధించి 24 గంటల విద్యుత్ అందిస్తామని చెప్పి, కనీసం 16 గంటలు కూడా విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదని మండిపడ్డారు. విద్యుత్ సరఫరా చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నాయకులు రవీందర్ రెడ్డి, పాల సాయిరాం, జాప శ్రీకాంత్ రెడ్డి, కొల రమేష్ గౌడ్, కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, బిఆర్ఎస్ నాయకులు మొయిజ్, రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# న్యూసెన్స్ చేస్తే చర్యలు తప్పవు

– రౌడీ షీటర్లను హెచ్చరించిన ఎస్ఐ విఠల్ రెడ్డి



**తాండూర్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :-** వివిధ కేసులలో నేరస్తులుగా ఉన్న రౌడీ షీటర్లకు కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆదివారం రోజు కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ లో పలు కేసులలో నిందితులుగా ఉన్న ఐదుగురు రౌడీషీటర్ లకు కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో నేరస్తులుగా ఉన్న రౌడీషీటర్లు ఇక నుంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఎలాంటి తగదాలకు వెళ్లకుండా మంచి నడవడికతో మెలగాలని సూచించారు. ఏ విధమైన అల్లర్లు,గొడవలలో తలదూర్చిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### శ్రీ షిరిడి సాయి బ్రహ్మోత్సవాల్లో
# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి, ఫిబ్రవరి 11: (ప్రజా జ్యోతి) పరిగి పట్టణ కేంద్రంలోని శ్రీ శిరిడి సాయి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, జడ్పిటిసి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. శ్రీ సాయినాధుని దర్శనం అనంతరం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంతో పాటు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని శ్రీ సాయినాధునుని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్ రవికుమార్, ఆలయ కమిటీ సభ్యులు నారాయణ రావు, మల్లయ్య, సాయినాధుని భక్త బృందం పట్టణ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మీర్ తాహేర్ అలికి జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన కొప్పల మహేష్ రెడ్డి



పరిగి, ఫిబ్రవరి 11: (ప్రజా జ్యోతి) పరిగి మున్సిపల్ 14 వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి జన్మదినం పరిగి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఇంటి ఆవరణములో జరుపుకున్న వేడుకలలో మీర్ తాహేర్ అలిని పూల మాలలు, శాలువాతో సత్కరించి కొప్పుల మహేష్ రెడ్డి శుభకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఏయంసి చైర్మన్ సురేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు నాగేశ్వర్, రవి కుమార్ తదితరులు మీర్ తాహెర్ అలి కి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.

# ఛలో నల్గొండ..మరో ఉద్యమానికి సిద్ధం

– కొప్పుల మహేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే



పరిగి, ఫిబ్రవరి 11: (ప్రజా జ్యోతి) ఈ నేల 13న తెలంగాణ రాష్ట్ర మాజీ , తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పిలుపును ఇచ్చారు. ఈ క్రమంలో ఛలో నల్గొండ వాల్ పోస్టర్లను విడుదల చేస్తూ.. పరిగి నుంచి 20 బస్సులు 100 కార్లు సమకూర్చి సభాకు బయలుదేరనున్నారు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రనికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వాన్ని నిలదియలి అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.

## జిల్లాస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన కేజీబీవీ విద్యార్థులు



ధారూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) జిల్లాస్థాయి కరాటే పోటీలు ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పోటీలలో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నుండి 19 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు మెడల్స్ వె-ంమొంటో అందజేశారు. ఒకే పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి మాట్లాడుతూ...మా పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో కరాటే పోటీలలో ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరెన్నో పథకాలను సాధిస్తామని సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు శిక్షణ కరాటే మాస్టర్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ లు అబ్దుల్ కరీం,నజీర్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తుల్జా భవాని టిఫిన్ సెంటర్ ను స్థానిక కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్యతమైన ఆహారాన్ని అందించాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు నరసింహ, నాయకులు హరీష్ మరియు నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు...




# కరాటేలో ప్రతిభా చాటిన విద్యార్థులు

– కరాటే మాస్టర్ మహ్మద్ కరీం మొద్దీన్






పరిగి, ఫిబ్రవరి 11: (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం గౌలి కార్ ఫంక్షన్ హాల్ లో నేషనల్ ఓపెన్ కరాటే – కుగ్ ఫూ ఛాంపియన్ షిప్ 2024 లో కరాటే మాస్టర్, పోలీస్ డిపార్ట్మెంట్ ట్రైనర్ మొహమ్మద్ కరీమోద్దీన్ సారథ్యంలో శిక్షణ పొంది 1వ ,2వ ,3 వ బహుమతులను ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుల్కచర్ల, దోమ మండలాలకు చెందిన విద్యార్థినులు ప్రసన్న, జ్యోతి, పూజ గెలుచుకున్నారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా వీళ్ళందరూ కొడంగల్ పట్టణానికి చెందిన మహ్మద్ కరీం మొద్దీన్ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బాలికలకు, బాలురకు కరాటే లో శిక్షణను ఇస్తూ వారిని ఆత్మవిశ్వాసంతో జీవితాన్ని సాగించాలని దృఢ సంకల్పంతో 15 సంవత్సరాల నుండి ఈ విద్యను నేర్పుతూ అందరికీ ఆదర్శంగా నిలిచిన కరాటే మాస్టర్ కరీముద్దీన్ కు పరిగి డిఎస్పి విద్య కరుణాసాగర్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ అలాగే పలువురు శుభాకాంక్షలు తెలియజేసారు.

# అమ్మా.. దుర్గమ్మ తల్లి శంకరన్నకు మంత్రి పదవి

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోసం కార్యకర్తల మొక్కులు



కొత్తూరు ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మంత్రి పదవి వరించాలని ఆదివారం ఉదయం విజయవాడలోని ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శంకర్ అభిమానులు. ఎలాగైనా తమ నేత ఎమ్మెల్యే శంకర్ కు మంత్రి పదవి వరించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో రాయికల్ శ్రీనివాస్, కంసాల్పల్లి మాజీ ఎంపిటిసి తు-పాకుల శేఖర్, అప్పారెడ్డి గూడెం డిప్యూటీ సర్పంచ్ సీతారాం, లింగారెడ్డి గూడ అశోక్, రాజు, రఘు తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి

– సహాయత ట్రస్ట్ చైర్మన్ మంజూర్ గౌరీ



మొయినాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరాలని సహాయత ట్రస్ట్ చైర్మన్ మంజూర్ గౌరీ అన్నారు. శనివారం రాత్రి మొయినాబాద్ మండల కేంద్రంలోని చాలెంజర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను అంబరాన్నంటేలా పాఠశాల అధ్యాపక విద్యార్థుల బృందం నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సహాయతా ట్రస్ట్ చైర్మన్ మంజూరు గౌరీ, కేంద్ర రీసెర్చ్ అభివృద్ధి శాఖ డైరెక్టర్ అమిరుల్లా ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి వేగవంతమైన, సాంకేతిక పరమైన రోజుల్లో సామాజికంగా విలువలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు. సమాజంలో చదువుకున్న వారికి విలువ ఉంటుందని, విద్య ద్వారా కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని పేర్కొన్నారు. చదువుతూనే కీర్తి ప్రతిష్టలతో పాటు సంస్కారం సైతం వస్తుందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదువుకున్నప్పుడు పాఠశాలతో పాటు ఉపాధ్యాయులకు, గ్రామాలకు, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు వస్తాయని పేర్కొన్నారు. సమాజంలో భవిష్యత్ తరాలకు దిక్సూచిగా నిలవాలంటే ఏకైక కారణం విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరి ఎదుటివారికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో పోటీ తత్వం విద్యతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. నేడు విలువలతో కూడిన విద్య వ్యక్తులకు సమాజానికి కుటుంబాలకు ఎంతో ప్రాముఖ్యత, ప్రభావితం ఉంటుందని వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను చదువుకొని ఉత్తమ ఫలితాలు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వెల్లడించారు. సమాజంలో మార్పు చదువుతూనే వస్తుందని ముఖ్యంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉంటూ వారి అభ్యున్నతకు కృషి చేయాలని వివరించారు. అనంతరం ముఖ్య అతిథులను పాఠశాల యజమాన్యం ఘనంగా సత్కరించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో సహాయత ట్రస్ట్ సీఈవో సయ్యద్ అని సుద్దీన్, ట్రెజరర్ దీని గౌరీ, ట్రస్టీ వలి మొహమ్మద్, ప్రిన్సిపాల్ శగుప్తా పర్వీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా వరికుప్పల సుధాకర్

## నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



యాచారం, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): జిల్లా కాంగ్రెస్ పార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్ (జిల్లా అధికార ప్రతినిధి)గా మండలంలోని మల్కీజ్గుడకు చెందిన వరికుప్పల సుధాకర్ నియమితులయ్యారు. డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి జారీ చేసిన ఉత్తర్వుల నియామక పత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తన నివాసంలో తన చేతుల మీదుగా నాయకులతో కలసి సుధాకర్ కు అందజేశారు. పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే నాయకులను, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. క్రమశిక్షణ విధేయత కలిగిన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి దిశగా అందించిన సేవలను గుర్తించి తనను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించడం సంతోషంగా ఉందని సుధాకర్ అన్నారు. ఇకముందు కూడా అదే తరహాలో కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో క్రమశిక్షణ, విధేయతతో పార్టీ మరింత అభ్యున్నతి చెందేలా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డికి, జిల్లా, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మస్కు నర్సింహ్మా, వైస్ ఎంపీపీ కె శ్రీవాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గౌరారం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్ , సీనియర్ నాయకురాలు అమృతసాగర్, ఎంపీటీసీలు లక్ష్మీపతి గౌడ్, జ్యోతి అరవింద్ నాయక్, మాజీ సర్పంచ్ లు పాండురంగారెడ్డి, కవిత శేఖర్ గౌడ్ దూస రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్, నక్క మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### రావి నారాయణరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్

# ప్రెసిడెంట్‌గా ఎన్నికల్లో సాతల గోపాల్ విజయం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి) రావి నారాయణ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ దేవేందర్ నగర్ లోని రావి నారాయణరెడ్డి రెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలక్షన్స్ 11 ఆదివారం నాడు నిర్వహించడం జరిగింది. బస్తీలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ఎన్నికలు నిర్వహించారు . ప్రజాస్వామ్యాన్ని కోరుతూ బస్తీ నూతన కమిటీ ఏర్పాటుకు ఎన్నికలు జరగాలని కోరుకున్న బస్తీవాసులు బస్తీ ఎలక్షన్ ను స్వాగతిస్తూ ఉత్సాహంగా ఓట్లలో పాల్గొన్నారు రాజ్యాంగబద్ధంగా ఎలక్షన్ రూల్స్ ను పాటిస్తూ ఎన్నికల ప్రశాంతంగా కొనసాగించారు అదేవిధంగా బస్తీ వాసులు ఓటర్లు కుడా బస్తీ వెల్ఫేర్ ఎన్నికలను స్వాగతిస్తూ పెద్ద ఎత్తున బస్తీలో నివసిస్తున్న వాళ్లు మరియు బస్తీలో ఇల్లు ఉండి ఇతర ప్రాంతాల్లో నివసించే వారు కూడ వచ్చి ఓట్లు వేయడం జరిగింది ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ మధ్యాహ్నం 1 గంటలకు ముగిసింది. అనంతరం బస్తి వాసుల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రారంభం అయింది. ఓట్ల ముగిసినా అనంతరం బస్తీ వాసులు అభ్యర్థుల ఆధ్వర్యంలో లెక్కింపు జరిగింది మొత్తం ఓట్లు 277 , పొలవగ నోట 1 , బొడస నరసింహ 136 ఓట్లు వచ్చాయి, సతల గోపాల్ కు 140 ఓట్లు వచ్చాయి 4 ఓట్ల తేడాతో సాతల గోపాల్ గెలుపొందడం జరిగింది . ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే గెలిచిన వారిని స్వాగతిస్తూ ప్రశాంతంగా కమిటీని ఏర్పాటు చేసుకుంటామని ప్రెసిడెంట్ అభ్యర్థులుగా బస్తీవాసుల సమక్షంలో ఎంపిక చేసుకుని ముందుకు కొనసాగుతామాని తెలియజేయడం జరిగింది.

# గూడ కిస్టా రెడ్డి పావని కుమార్తె కుమారుల నూతన వస్త్ర అలంకరణ



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామరం పగిడి ప్రతాప్ రెడ్డి గార్డెన్ లో గూడ కిష్ట రెడ్డి పావని దంపతుల కుమార్తె గూడ సంహితా రెడ్డి,కుమారుడు గూడ రాజశేఖర్ రెడ్డి ల నూతన వస్త్ర అలంకరణ బంధువులు మిత్రులు మధ్య అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తాత గూడ రాజిరెడ్డి,నానమ్మ గూడ సుజాత ,బాబాయి గూడ దేవేందర్ రెడ్డి పిన్ని గూడ లావణ్య కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వదించారు.

### కట్టమైసమ్మ కటాక్షం అందరిపై ఉండి

# సుఖసంతోషాలతో జీవించాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద





కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి ) సూరారం కట్ట మైసమ్మ జాతరను పురస్కరించుకొని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై కట్టమైసమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో గ్రామదేవతల ఆరాధన ఎక్కువగా ఉంటుందని ఊర్లో ఉండే చెరువులు ఉప్పొంగకుండా గ్రామ ప్రజలను చల్లంగా చూడు తల్లి అంటూ భక్తులు కొలిచే దైవం కట్ట మైసమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గత పదేండ్ల పాలనలో పాలమూరు జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం..!

- రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చింది - సిడబ్ల్యూసి చల్లా వంశీ చందర్ రెడ్డి
- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





నందిగామ, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను గత పదేండ్ల అధికారంలో ఉన్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేసాయని ఈ ప్రాంతంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించుకోవడానికి పాలమూరు న్యాయ యాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్న ప్రత్యేక ఆహ్వానితుడు సిడబ్ల్యూసి చల్లా వంశీ చందర్ రెడ్డి. ఆదివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంతో పాటు చెగూర్, వెంకమ్మగూడ, వీర్లపల్లి, అప్పారెడ్డిగూడ గ్రామాల్లో షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో న్యాయ యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, జంగ నరసింహ, పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్, తులసీరామ్, బుగ్గ శ్రవణ్, పాండు తదితరులైె పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- గ్లాస్ అల్యూమినియం వర్క్స్ షాప్ ప్రారంభం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి): యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూనే స్వశక్తితో ఎదిగి ఆర్థిక అభివృద్ధి సాధించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్లలో ఆదివారం జోగు జగన్ ఏర్పాటు చేసిన శ్రీ సాయిరాం గ్లాస్ అల్యూమినియం వర్క్స్ షాపును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నైపుణ్యం గల యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని సద్వినియోగం చేసుకోవాలని చెడు మార్గంలో వెళ్లకుండా స్వయం ఉపాధి మార్గాల ద్వారా యువత స్వశక్తితో ఎదుగుతూనే ఆర్థికంగా రాణించి అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో చీమల జంగయ్య, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, పొలమోని అనిల్, రాజు, సుంకరి ప్రవీణ్, బత్తుల రాజు, బద్దు విజయ్, కొండిగారి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ విభజన బోనస్ ప్రకటించిన క్యాప్రీ గ్లోబల్ క్యాపిటల్ లిమిటెడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి) : ఎంఎస్ఎంఈ, అఫర్డబుల్ హౌసింగ్, కన్‌స్ట్రక్షన్ ఫైనాన్స్ సెగ్మెంట్లలో ఉనికి ఉన్న డైవర్సిఫైడ్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ(ఎన్‌బీఎఫ్‌సీ) క్యాప్రీ గ్లోబల్ క్యాపిటల్ లిమిటెడ్(సీజీసీఎల్) డైరెక్టర్ల బోర్డు స్టాక్ విభజన, 1:1 బోనస్ ఇష్యూకు ఆమోదం తెలిపిందని సీజీసీఎల్ ప్రతినిధులు ఆదివారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పబ్లిక్ ఇష్యూ, ప్రైవేట్ ప్లేస్ మెంట్ ద్వారా నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల విడతల వారీగా రూ.500 కోట్ల వరకు జారీ చేసేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. జనవరి 27న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో రూ.2 విలువ కలిగిన ఒక ఈక్విటీ షేరును రూ.1 విలువ కలిగిన రెండు ఈక్విటీ షేర్లుగా విభజించేందుకు ఆమోదం తెలిపిందన్నారు. కంపెనీ బోర్డు 1:1 బోనస్ ఇష్యూకు ఆమోదం తెలిపింది, అంటే రూ.1 విలువ కలిగిన ప్రతి పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేరుకు రూ.1 విలువ కలిగిన ఒక కొత్త ఫుల్లీ పెయిడ్-అప్ బోనస్ ఈక్విటీ షేరు. 2024 ఫిబ్రవరి 22, గురువారం జరగబోయే కంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి స్టాక్ విభజన, బోనస్ కోసం కంపెనీ రికార్డు తేదీని 2024 మార్చి 5 గా నిర్ణయించిందన్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

– పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పని చేయాలి

– చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ బీమ్ భరత్





**చేవెళ్ల ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భీమ భరత్ అన్నారు. ఆదివారం ఆయన స్వగృహంలో టిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వెయ్యాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అందిస్తుందని పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే అత్యధిక అసెంబ్లీ స్థానాలు గెలిపించుకున్నామో అత్యధిక పార్లమెంట్ స్థానాల గెలుపుకై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో టీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాల్కాపోల్ల సాయి కుమార్,బెగరి బాలరాజు ,ఎం బాలరాజు, మద్దెల శ్రీను, అట్టపురం నర్సింలు,పల్లట్ల శ్రీశైలం, బూరుగుపల్లి కొండ రెడ్డి , ఎన్ నరేందర్ రెడ్డి, డి రవీందర్ రెడ్డి, ఎండీ నసీర్,వెంకటేష్,ఎం కమల్, నారె గుడెం పాండు రంగ రెడ్డి, పి శ్రీనివాస్, అలంపల్లీ కిష్టయ్య,అలంపల్లి బాలు, చించల్ పేట్ గ్రామ అధ్యక్షులు ఎం పాండు రంగ రెడ్డి , ఉపాధ్యక్షులు కమిని వెంటటయ్య, ఎండీ అద్నాన్, శేకర్, వెంకటయ్య, హన్మంతు యాదవ్, శంకర్ రెడ్డి , టీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాంగ్ కాంగ్ విదేశీ పర్యటనకు ఎంపికైన యెన్కెపల్లి విద్యార్థి



**మొయినాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలం యెన్కెపల్లి గ్రామానికి చెందిన వడ్డే శ్రీనివాస్. కుమారుడు రితికేష్ హ్యాంగ్ కాంగ్ విదేశీ పర్యటనకు ఎంపికయ్యాడు. హైదరాబాద్ లోని భవాని మోడల్ స్కూల్లో చదువుతున్న రితికేష్ క్యాట్ అకాడమీ నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచాడు. ఈ పోటీలో 35 పాఠశాలలు నుంచి విద్యార్థులు పాల్గొనగా 4వ తరగతి చదువుతున్న రితికేష్ విజేతగా నిలిచాడు. దీంతో గ్రామంలో ప్రజలు రితికేష్ ప్రతిభను అభినందనలతో ముంచెత్తుతున్నారు. క్యాట్ అకాడమీ చైర్మన్ డా.మహమ్మద్ అన్వార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

### సొంత నిధులతో సిసి కెమెరాలు

# ఏర్పాటు చేసిన కొత్త కిషోర్ గౌడ్

– నిఘా నీడలో పిఎన్ఆర్ నగర్ కాలనీ

– కొత్త కిషోర్ గౌడ్ కృషి అభినందనీయం, సీఐ గోవింద్ రెడ్డి



**మేడిపల్లి ఫిబ్రవరి 11(ప్రజాజ్యోతి)** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 16వ డివిజన్ పి ఎన్ ఆర్ కాలనీలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి,ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ సీసీ కెమెరాలు శాంతి భద్రతలను కాపాడడంలో ప్రధాన పాత్ర వహిస్తున్నాయి నేరాలను అరికట్టడంలోనూ నేరస్తులను త్వరితగతన గుర్తించి వారికి శిక్ష పడే కార్యక్రమంలో సీసీ కెమెరాలు ప్రధాన భూమిక వహిస్తున్నాయి అని తెలియజేశారు.సీసీ కెమెరాలు ప్రాముఖ్యత తెలియజేస్తూ వాటి ఉపయోగాలను వివరించి స్థానికులకు అవగాహన కల్పించారు కాలనీలో ప్రతి ఒక్కరూ వారి ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ. కాలనీలో సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కొత్త కిషోర్ గౌడ్ కు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఎస్ ఐ శివకుమార్,16వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ దిలీప్ రెడ్డి,కాలనీ ప్రెసిడెంట్ కె అశోక్ యాదవ్, కాలనీవాసులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు



**యాచారం, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలో మేడిపల్లి నక్కర్తలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ నూతన సీఐగాహౌగరాజు బాధ్యతలు స్వీకరించారు. నాగరాజు స్పెషల్ బ్రాంచ్ నుంచి గ్రీన్ ఫార్మా సిటీ పిఎస్ కు బదిలీ అయ్యారు. కాగా గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ లో గతంలో విధులు నిర్వర్తించిన సీఐ రామాంజనేయులు స్పెషల్ బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూనే శాంతి భద్రతల పరిరక్షణకు మరింత కృషి చేస్తానని సిఐ నాగరాజు అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని పేర్కొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు మాట్లాడాలి

– ఇప్పుడు అభివృద్ధిపై దృష్టి సారించాలి

– విద్యా,వైద్యం, సంక్షేమము, రవాణా వ్యవస్థలు అభివృద్ధిలో ప్రధానమైనవి

– ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తాం

– మంత్రి దామోదర రాజనర్సింహ





**మునిపల్లి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)** ఎన్నికలు జరిగేవరకే రాజకీయాలు మాట్లాడాలని ఆ తర్వాత ఇప్పుడు ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రధాన దృష్టి సారించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ స్పష్టం చేశారు. ఆదివారం రోజున మునిపల్లి మండలంలో ఆయన పర్యటించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు . బుదేరా నుండి హస్నాబాద్ కర్చల్ మీదుగా సిరూర్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. మండల కేంద్రమైన మోడల్ స్కూలుకు, బాలికల హాస్టల్ అభివృద్ధికి గానూ 1.24 లక్షలు నిధులను కేటాయించారు. గతంలో తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే మండలంలో మోడల్ స్కూలును తేవటం జరిగింది అన్నారు. మునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా మంత్రి సందర్శించారు. పాఠశాల భవనం శితిలావస్థలో ఉండటంతో పాత భవనాన్ని పూర్తిగా తొలగించి నూతన భవన నిర్మాణానికి కావాల్సిన అంచనా ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను 4.50 కోట్ల రూపాయలు మంజూరుకు హామీ ఇచ్చారు. మునిపల్లి మండలం భుదేరాలో గల జూనియర్ కళాశాల , మహిళ డిగ్రీ కళాశాల ల నుండి మేన్ రోడ్డు వరకు యన్ హెచ్ 65 నుండి అర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు రూ. 60 లక్షలతో చేపట్టనున్న సి సి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కంకోల్ గ్రామంలో రూ. 2.50 కోట్ల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తి అయితే 16 గ్రామాల ప్రజలకు సేవలు అందుతాయని అని అన్నారు. పెద్ద చెల్మెడ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనానికి రూ.4.35 కోట్లతో శంకుస్థాపన చేశారు. తాటిపల్లీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ.37లక్షలతో రూఫ్ , బాత్రూం పైపులైన్ , సెప్టిక్ ట్యాంక్ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. రెసిడెన్సియల్ కళాశాలకు కేటాయించిన స్థలాన్ని పూర్తిగా సర్వే చేయించాలని అన్నారు. అదనపు గదుల నిర్మాణం, కాంపౌండ్ వాల్, గేటు ఏర్పాటుకు క్రీడ మౌలిక సదుపాయాల కల్పన కు అవసరమైన అంచనా ప్రతిపాదనలు తయ్యారు చేసి ఇవ్వాలని సంభంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. మునిపల్లి మండలంలో తాను గతంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి తప్ప గత పదేళ్ల నుండి కొత్తగా అభివృద్ధి జరిగింది ఏమి లేదు అన్నారు. ముఖ్యంగా బాలికల చదువు పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ వెంకటేశ్వర్లు , ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి , డి యం హ్యాచ్ ఓ డా. గాయత్రి దేవి, జడ్ పి సి ఇ ఓ ఎల్లయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు రసూల్ పటేల్, యం పి టి సి పాండు, మాజీ, యం పి పి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, తాటిపల్లి గ్రామ సర్పంచ్ అంజిరెడ్డి, తాటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కనకరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారుతి, వివిధ శాఖల అధికారులు కళాశాలల , పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు , గ్రామాల ప్రజలు , ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.